నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 26 మే 2024 | www.navatelangana.com

ఘనంగా గ్రామదేవతలకు బోనాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామంలో బొడ్రాయి నాభిశిల విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం లో భాగంగా శనివారం గ్రామంలోని గ్రామ దేవతలకు పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ వారి కులదైవాలను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మర్కుక్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఈ సంవత్సరం వానలు సమృద్ధిగా కురువాలని అమ్మవార్లను కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘాల నాయకులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - గుమ్మడిదల :

గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో వారం రోజుల క్రితం అకాల వర్షం పిడుగుపాటుకు మృతి చెందిన కొరివి బిక్షపతి 45 కుటుంబాని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ శనివారం పరామర్శించారు తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో వారి ఉన్నత చదువుల కొరకు చేయూతనిస్తానని హామీ ఇస్తూ తగిన ఆర్థిక సహాయం అందజేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు కార్యక్రమంలో జింక గోపాల్, గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి గ్యారాల మల్లేష్, దర్గా బిక్షపతి, మాణిక్యరావు, ప్రకాష్, కొరివి సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోగలం...

జహీరాబాద్ లో సిఐటియు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతుల్లో సిఐటియూ జిల్లా అధ్యక్షుడు మల్లేశం...



నవతెలంగాణ జహీరాబాద్

కార్మిక హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోగలుగుతామని, ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాటం ఉధతం చేస్తామని సిఐటియూ జిల్లా అధ్యక్షుడు బీ .మల్లేశం అన్నారు. శనివారం జహీరాబాద్ ఏరియా సిఐటియు కార్యకర్తల ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా లేబర్ కోడ్స్ తెచ్చి కోట్లాదిమంది కార్మికుల ప్రయోజనాలు కాదని కేవలం కొంతమంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని దుయ్యబట్టారు. దాని స్థానాన్ని భర్తీ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, ఈ విధానాలపై భవిష్యత్తులో అనేక పోరాట ఉద్యమాలు నిర్వహిస్తామని పోరాటల ద్వారానే హక్కులు సాధించుకోగలుగుతామని అన్నారు. ఇప్పటికే వివిధ సంఘాలను కలుపుకొని కార్మికుల హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనత సిఐటి కు దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ కలిసికట్టుగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు ఈ ఉద్యమాలకు కార్మికులందరు మరోమారు నడుం బిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, వివిధ యూనియన్లు, రంగాల నాయకులు రాజిరెడ్డి సందీప్ రెడ్డి నరసయ్య నారాయణ గణేష్, వంశీ, గౌరమ్మ జగదాంబ యశోదమ్మ ఎల్లప్ప పవన్ బక్కన్న విజయలక్ష్మి ఉన్నారు.

అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి

మూడు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయి
సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ- కొమురవెల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ చెల్లించాలని లేకపోతేరైతులతో కలిసి ఉద్యమం లేవనెత్తుతామని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు క్వింటాలు వడ్లకు బోనస్ గా రూ. 500 లు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకే బోనస్ ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనకు నిదర్శనం అన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జీలుగ, జనుము, పెసర విత్తనాల కొరత తీవ్రంగా ఉందని వెంటనే రైతులకు కావలసిన విత్తనాలు అందుబాటులోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బిజెపి, బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ లు రైతులకు హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కి రైతులను నిండా ముంచాయని మూడు పార్టీలు రైతులను మోసం చేసిన పార్టీలేఅన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, అత్తినీశారద, రాంసాగర్ తాజా మాజి సర్పంచ్ తడూరి రవీందర్, మండల నాయకులు తెలు ఇస్తారి, తడూరి మల్లేశం, వుల్ల%శీ%పల్లి సాయిలు,ఎల్లయ్య ఆరుట్ల రవీందర్, నరేష్, భరత్ పాల్గొన్నారు

విత్తనాలు కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ - గుమ్మడిదల :

వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు సూచించారు శనివారం గుమ్మడిదల మండలం అన్నారం, కొత్తపల్లి, గ్రామాల రైతులకు వానాకాలం పంటకు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచుల నుండి విత్తనాలను కొనుగోలు చేయకూడదని కొనుగోలు చేసిన షాపుల నుండి రసీదును కచ్చితంగా తీసుకోవాలని విత్తన ప్యాకెట్ మరియు రసీదును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేసిన బ్యాగు పై తయారుచేసిన తేదీ మరియు వాటి కాల పరిమితి చివరి తేదీని ఉండేలా చూసుకోవాలని తెలిపారు నాణ్యమైన విత్తనాలను అమ్మకుండా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత షాప్ యజమానులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి రైతులకు అవగాహన కల్పిస్తామని సూచించారు కార్యక్రమంలో ఏఈవోలు అస్మిత, నికిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్పి ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ - కోహిర్

మండల కేంద్రమైన కోహిర్ రైతు వేదికలో శనివారం ఫర్టిలైజర్ డీలర్లకు ఏర్పాటుచేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ విత్తనాలు ఎరువులు, పురుగుల మందులు ఎమ్మార్పీ ధర కంటే కఠిన చర్యలు తీసుకుంటామని, కాలము చెల్లిన విత్తనాలు పురుగుల మందులు విక్రయించకూడదని, ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనాలు ఎరువులు మాత్రమే అమ్మాలని ప్రతి దానికి రసీదు ఉండాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, మండల కేంద్రంలోని డీలర్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కరువు

- టెంట్లు లేవు,
- తాగేందుకు నీరు లేదు



నవతెలంగాణ- గజ్వేల్

వేసవి ఎండలు 45 డిగ్రీలు ఉంటున్నా ఎండల్లో రెక్కలు ముక్కలు చేసుకొని ఉపాధి పనికి పోతున్న కూలీలకు కనీస వసతులు కల్పించడం లేదు. ఇంటి నుండే తాగేందుకు నీరు తెచ్చుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించడం లేదు. చంటి పిల్లలు తీసుకొస్తే వారిని పట్టుకునేందుకు ఆయాలను కూడా ఏర్పాటు చేయాలని చట్టంలో ఉన్నప్పటికీ ఎక్కడా అమలు కావడం లేదు. పనిచోటనే చిన్నారులను ఎండలకు వదిలేసి ఉపాధి కూలి కోస్తున్న తల్లులు పనిచేస్తున్నారు. టెంట్లు ఎక్కడ కనిపించడం లేదు. నెత్తి మీద టవాలు రుమాలు మాత్రమే కనిపిస్తుంది తప్ప నీడ ఎక్కడా లేదు. జిల్లాలోని ఉపాధిహామీ కూలీలకు ఆయా గ్రామపంచాయితీల ఆధ్వర్యంలో తాగునీరు,నీడ వసతి కల్పించాలని ప్రభుత్వం నుండి ఆయా శాఖల సిబ్బందికి అదేశాలందినా కూలీలకు సరిపడ నీడ లేక, తాగునీరు లేక కూలీలు అవేదన చెందుతున్నారు. జిల్లాలో 1.99 లక్షల జాబ్ కార్డులుకు గాను 4 లక్షల కూలీలు ఉన్నారు. క్రియాశీలకంగా 1.22 లక్షల జాబుకార్డుదారులకు గాను 2.22 లక్షల కూలీలు క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఉపాధి హామీ కూలీకి రొజువారి వేతనం 300 రావాలి కాని రొజువారి వేతనం 196 కంటె ఎక్కువ పడటం లేదు. కూలీలకు కనీస సౌకర్యాలైన నీరు,నీడ,పనిముట్లు,పోస్టు ఎడ్ బాక్సులు తప్పని సరిగా కూలీల పని ప్రదేశం వద్ద ఉండాలి కాని తెచ్చిన నీరు సరిపొవడం లేదు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీలకు క్రమం తప్పకుండా ఇవ్వాలి కాని అవికుడా అరకొరగానే ఇస్తున్నారు.

కూలి పడడం లేదు : రజినీకాంత్



ఉపాధి పనులు ఉదయం లేచి వెళు తున్న. అయినా కూలీ గిట్టుబాటు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం చట్టంలో పేర్కొన్న విధంగా సౌకర్యాలు లేవు. కూలీ పెంచాలి పది దినాలు పెంచాలి. కూలీ డబ్బులు సకాలంలో ఇవ్వాలి.

డబ్బులు చేతికే ఇవ్వాలి : యాదమ్మ



ఉపాధి కూలీ డబ్బులు బ్యాంకు అకౌంట్‌లో వేస్తున్నారు. గతంలో చేతికే ఇచ్చేవారు. ఇప్పుడు ఇచ్చే కూలి బ్యాంకులో వేయడం వల్ల గజ్వేల్‌కు వెళ్లవలసి వస్తుంది. బ్యాంకులో గంటల తరబడి వరుసలో నిలబడవలసి వస్తుంది. పనిచేసే చోటనే కూలి చెల్లిస్తే బాగుంటుంది.

ఉపాధి కూలికి రోజుకు రూ.600 ఇవ్వాలి
సీపీఐ(ఎం) నాయకులు ఎల్లయ్య



ఉపాధి కూలీలకు రోజుకు రూ 600 ఇవ్వాలి. 200 రోజులు పని దినం కల్పించాలి. ఆన్లైన్ సిస్టం అమలు చేయవద్దు. పాత విధానాన్ని కొనసాగించాలి. పనిముట్లు పూర్తిస్థాయిలో అందించాలి. పని చేసే చోట టెంట్లు బోరెలు వేయించాలి. చిన్నపిల్లలకు ఆయాను ఏర్పాటు చేయాలి.

కూలి డబ్బులు చెల్లించాలి
డిబిఎఫ్ నాయకులు ఏగొండ స్వామి



ఉపాధి కూలీలకు రోజువారిగా పని కల్పించాలి. కూలి డబ్బులు నెలల తరబడి ఆపకుండా వెంటనే చెల్లించాలి. ఉపాధి చట్టంలో పేర్కొన్న అన్ని వసతులను పని చేసే చోట ఏర్పాటు చేయాలి. కానీ ఎక్కడ కూడా చట్టంలో ఉన్న వసతులను ప్రభుత్వాలు కల్పించడం లేదు.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ ఫీజుల దోపిడి దందా బంద్ కావాలి

- తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే తేవాలి
- ఎస్ఎఫ్ఐ - రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ ఫీజులు దోపిడి దందా బంద్ కావాలినీ, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సంగారెడ్డి లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ లు హాజరై మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో రోజురోజుకి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు చేలారేగిపోతున్నాయని అని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల ఒక ఎల్.కె.జి విద్యార్థికి 50 వేల నుండి రెండు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది అని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఫీజులు అనేది నోటీసు బోర్డులో పెట్టాలి కానీ ఏ ఒక్క విద్యాసంస్థ కూడా వారు పాఠశాలలో ఫీజులు బహిర్గతం చేసిన పరిస్థితి లేదు అని అన్నారు. విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. ప్రైవేటు ఫీజుల దందాను నియంత్రించేందుకు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమబెంగాల్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ సహా 15 రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తెచ్చాయి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మంత్రుల సబ్ కమిటీ వేసిన ఫలితం లేదని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ప్రకారం విద్యను ఉచితంగా అందించాలి అని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజులను ప్రతి సంవత్సరం ప్రభుత్వం సమగ్రంగా ఎకౌంట్స్ పరిశీలన చేసి సరైన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే నిర్వహణ ఖర్చులు 15% మించకుండా పెంచుకునేలా చట్టం చేయాలి అని అన్నారు. ఫీజులను ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జడ్జి కమిటీ సభ్యులు గా ఉండి ఉన్న డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి అని అన్నారు. పాఠశాలలను దుకాణాలు గా మార్చి టై, బెల్ట్, పాఠ్యపుస్తకాలు, అమ్మె వాటిగా మార్చే చర్యలు కూడా నియంత్రణ చేయాలి అని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను దిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠినంగా చట్టాలు రూపొందించాలి అని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రణకై చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు , విద్యావేత్తలు, చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమంలో కలసిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజేష్ , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు విష్ణువర్ధన్, రాహుల్, నాయకులు రవి, కిరణ్, కుమార్ ప్రజాసంఘాల నాయకులు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, సిఐటియు నాయకులు బాబురావు, యుటిఎఫ్ జిల్లా నాయకులు సాయితేజ , కెవిపిఎస్ సహాయ కార్యదర్శి దాస్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు..

ప్రభుత్వ శాఖాల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

- జులై 23,24 న సంగారెడ్డి 3వ జిల్లా మహాసభలు
- ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ%శీ% విఫలం చెందిందని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య హెచ్చరించారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు యం. బస్వారాజు పాటిల్ అధ్యక్షతన కేవల్ కిషన్ భవన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8 ఏండ్లు అవుతున్న నేటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యలకు ఎందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉందని, దాన్ని అమలు చేయడం లేదన్నారు, మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017 ను వెంటనే అమలు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హెూమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్ ప్రకారం అంటీజం, సెరిబ్రల్ పాల్సి, వైకాల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.2016 ఆర్ పి డి, నేషనల్ ట్రస్ట్ లకు చీఫ్ కమిషనర్స్ నియమించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.2011నుండి వికలాంగుల పెన్షన్ కేవలం 300 రూపాయలే ఇస్తున్నారని, నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

జులై 23,24 తేదీల్లో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

జులై 23,24 తేదీల్లో ఎన్ పి ఆర్ డి సంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు ఏ. మాణిక్, జిల్లా అధ్యక్షులు బస్వారాజు పాటిల్ తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభల్లో జిల్లాలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సహాయక పరికరాలు వెంటనే పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయలక్ష్మి జిల్లా నాయకులు రాంచంధర్, పి సుభాష్, పి.గోపాల్ రెడ్డి, హెచ్.శంకర్ నాయక్,బి ప్రకాష్ రావు, సురేష్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు జే.మల్లికార్జున్



నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తు కాలరాస్తుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సీఐటీయూ నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని భూమి బుక్తీ విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు. హమాలి అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని పెరుగుతున్న ధరలకు అందరికీ కంట కార్మికులకు వేతనాలు పెంచాలని వేతనాలు పెంపుడం కోసం పోరాటమే మార్గమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేయకపోవడం చాలా దుర్మార్గం అని అన్నారు. హాస్పిటల్, మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సరిగా రాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాగా రెడ్డి వి. ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, సురేష్, నాయకులు రాజు, సువర్ణ, శోభ, మంజుల, రాజు, భూషణం, మల్లేశం, జనార్ధన్, లక్ష్మణ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఎం పార్టీ మద్దతు

మరోసారి మోసం చేయదానికి వస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలి
సీపీఎం జిల్లా సిద్దిపేట కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లారెడ్డి మాట్లాడుతూ వామపక్షాలు బలపరిచిన తీన్మార్ మల్లన్నకు బ్యాలెట్‌లోని సీరియల్ నెంబర్ 2లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఉద్యోగ నియామకాలు లేక, నోటిఫికేషన్‌లు వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో గత ప్రభుత్వం ఆటలాడుకుందని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లిస్తామని కాలయాపన చేసి పబ్బం గడుపుకున్న గత ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేసిన ఘనత, చరిత్ర పట్టభద్రులదేనని ఆయన అన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులకు న్యాయం జరగాలని, నిరుద్యోగుల పక్షాన తీన్మార్ మల్లన్న తమ గళాన్ని వినిపించాలన్నారు. మాయ మాటలతో మరోసారి మోసం చేయడానికి వస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించి మొదటి ప్రాధాన్యత ఓట్లను తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. నేడు బీజేపీ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రైవేటీకరణ విధానాల వల్ల లౌకిక విలువలు ప్రజాస్వామ్యనికి చోటు లేకుండా పోతుందని, యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా బీజేపీ ఏ మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. దేశాభివృద్ధి కోసం, దేశ భవిష్యత్తు కోసం ఇండియా కూటమి ఏర్పడిందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్ కుమార్, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, దూల్మిట్ట మండల బాధ్యులు చొప్పరి రవి కుమార్, జిల్లా కమిటి సభ్యులు, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, శాఖ కార్యదర్శులు ఆముదాల నర్సిరెడ్డి, ముస్యాల ప్రభాకర్, ఎర్రబోస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నెలాఖరులోగా అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి

నవతెలంగాణ-సంగారెడ్డి



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శనివారం పటాన్ చెర్వు మండలం, పాశ మైలారం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి మండలం, రాజంపేటలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజినీరింగ్ విభాగ అధికారులు డిఈ రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. శ్రీనివాస్ రెడ్డి, ఏంఈఓలు వెంకటరత్నం, వెంకట నర్సింహులు , హెచ్ ఎం . లింబాజీ, ఇంజినీరింగ్ శాఖాధికారులు అంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి వార్షికోత్సవాల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-పుల్కల్



మండల పరిధిలోని కోడూరు గ్రామంలో గత రెండు రోజులుగా పోచమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలా దేవుళ్ళ ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. కుల మతాలు, పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ పండుగ నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామం సుభిక్షంగా ఉండి.. పచ్చని పంటలతో రైతుల ఇండ్లు కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి, సీనియర్ నాయకులురామ్ చంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, నారాయణరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్‌లో ఇద్దరు సస్పెన్షన్?

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు అధికారులు సస్పెన్స్ కు గురైనట్టు విశ్వసనీయ సమాచారం. మున్సిపాల్టీ పరిధిలో బడాబాబులకు అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్ల కు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సస్పెన్స్ గురైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బొల్లారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వివరాలు తెలుసుకొనేందుకు ప్రయత్నించగా కమీషనర్ నిరాకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపిసి ఎంఎల్‌టి, (ఒకేషనల్ కోర్స్)లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 24 నుండి 31 వరకు ఆన్లైన్లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసు కోవాలని మెదక్ వెస్ట్ రీజియన్ సమన్వయకర్త భీమయ్య శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

న్యాయ సేవాధికారి సంస్థ ప్యానల్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రమేష్ శనివారం సంగారెడ్డి కోర్టు ప్రాంగణం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున ఉన్న ప్యానల్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మొదటి అదనపు జిల్లా జడ్జ్ కె. జయంతి పాల్గొని న్యాయ సేవాధికార సంస్థ వారు పేదవారి కోసం ఉచితంగా న్యాయ సేవ చేయుటకు ఉన్న ప్యానల్ న్యాయవాదులతో వారికి కేటాయించిన కేసుల గురించి అడిగి అవి ఏ స్టేజ్ లో ఉన్నాయో పేదవారికి న్యాయ సేవ ఏ విధంగా అందిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.

విత్తన కొనుగోలు పై అవగాహన



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యసాయాధికారి విజయ రత్న మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ 30 వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులను చైతన్యం చేస్తామన్నారు. ముఖ్యంగా లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి అని చెప్పారు.

కొండాపూర్ రైతులకు వ్యవసాయ శిక్షణ

నవతెలంగాణ-కొండాపూర్



భారతదేశంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ప్రాక్టీషనర్‌పై నిర్మాణాత్మక, గుర్తింపు పొందిన నైపుణ్యాభివృద్ధి కోర్సుకు మార్గం సుగమం చేస్తూ, నేషనల్ స్కిల్స్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాన్ కొండాపూర్ రైతులకు సంగారెడ్డిలోని మహిళా సమైక్య భవనంలో పైలట్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భారతదేశ అగ్రికల్చరల్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు ఆస్ట్రేలియాలోని అడిలైడ్ విశ్వవిద్యాలయంతో కలిసి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నైపుణ్యం మరియు వ్యవస్థాపకత అభివృద్ధి ప్రాజెక్టులపై పనిచేస్తున్న ఎన్ఎస్ఎఫ్ఐ అనే సంస్థ కీలకమైన మరియు భవిష్యత్తుకు సంబంధించిన ఐదు నైపుణ్య కోర్సుల అభివృద్ధిని ప్రారంభించింది. భారతదేశంలో వ్యవసాయ రంగానికి. ఈ వినూత్న ప్రయత్నానికి ఆస్ట్రేలియా ప్రభుత్వంలోని విద్యా శాఖ మద్దతు ఇస్తుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రాథమిక పునాది రెండు దేశాల మధ్య ఆలో చనలు మరియు నైపుణ్యం యొక్క పరస్పర మార్పిడిలో ఉంది. ఈ ప్రాజెక్ట్ అడిలైడ్ విశ్వవిద్యాలయం, స్కిల్స్ ఇంపాక్ట్ (ఆస్ట్రేలియా) మరియు ఇతర ప్రసిద్ధ భారతీ య మరియు ఆస్ట్రేలియన్ శిక్షణా సంస్థలతో భాగస్వామ్యాన్ని ముందుకు తెస్తుం ది. అటువంటి సహకారాల ద్వారా, భారతదేశం కోసం ఈ ఐదు కోర్సులను అభివృద్ధి చేయడానికి చేర్చబడిన ఆస్ట్రేలియన్ వ్యవసాయ నైపుణ్య పర్యావరణ వ్యవస్థలో కొన్ని ఉత్తమ పద్ధతులను ప్రాజెక్ట్ తీసుకురాగలిగింది. అవెంటియా ఇన్స్టిట్యూట్ నుండి డొమైన్ నిపుణులు డాక్టర్ రామ రామినేని, కెవిన్ బెల్ మరియు అవెం టియా ఇన్స్టిట్యూట్ నుండి హర్ప్రగత్ సింగ్ ఐదు రోజుల పాటు శిక్షణను అందిం చారు. ఫీల్డ్‌కో ఆర్డినేటర్ ఎస్ జైపాల్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ డి ఇబ్రహీం, రైతులు పాల్గొన్నారు



విత్తనాల కొనుగోలులో తస్మాత్ జాగ్రత్త

నవతెలంగాణ-రాయికోడ్

విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ అన్నారు. శనివారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని జంభిగి,మామిడిపల్లి,మొరటుగా, అల్లాపూర్, ఏనికేపల్లి గ్రామాల రైతులకు అవగహన నిర్వహించారు. లూజుగా వున్న బస్తాల్లో విత్తనాలు కొనుగోలు చేయరదన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి తప్పని సరిగా బిల్లును తీసుకోవాలన్నారు.విత్తన పెకెట్,బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. మహబత్ పూర్ గ్రామాల్లోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఖరీఫ్ సీజన్ కు జనుము విత్తనాలు పంపిణీ చేశారు ఒక్క బస్తా బరువు 40 కిలోలు , ధర 1448 రూపాయలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శంకర్,నాయకులు కృష్ణ రైతులు తదితరులు పల్గొనన్నారు.

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలిపించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్సీ ఇన్చార్జ్ కొండాపురం జగన్ పిలుపునిచ్చారు. ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా గత పది రోజులుగా డోర్నకల్ అసెంబ్లీలో గ్రామగ్రామాలు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రేమేం దర్‌రెడ్డిని గెలిపించాలని మేధావులు యువకులు సంసిద్ధమయ్యారన్నారు. ప్రేమేం దర్‌రెడ్డికి గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దీలిప్, మండల ప్రధాన కార్యదర్శిలు వీరన్న, రజినీ తదితరులు పాల్గొన్నారు.

మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

- ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- ప్రధాన కూడళ్ళలో చెత్త వేస్తే రూ 5000 జరిమానా
- నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న జిహెచ్ఎంసి

నవతెలంగాణ-పటాన్‌చెరు



హైదరాబాద్ మహా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాదు మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి జిహెచ్ఎంసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోందని పటాన్ చెరు సర్కిల్ సానిటేషన్ అధికారులు తెలిపారు. జిహెచ్ఎంసి నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో హైదరాబాద్ మహానగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని గ్రేటర్ అధికారులు పిలుపునిచ్చారు. పటాన్ చెరు సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లలోనీ ప్రధాన కూడళ్లలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా చెత్తను వేసే 58 పాయింట్లును గుర్తించామన్నారు. గత 20 రోజుల క్రితం ప్రారంభమైన ఈ స్పెషల్ డ్రైవ్ లో ఇప్పటికే 20 చెత్త పాయింట్లలో చెత్తను వేయడాన్ని అరికట్టామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ముగిసే లోపు మిగతా చెత్త పాయింట్లలో సైతం పూర్తిగా నిర్మూలిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలను చైతన్య పరచడానికి చెత్త తరచుగా వేసే పాయింట్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా చెత్తను వేసే సమయంలో గుర్తించి ఐదు వేల రూపాయల జరిమానాలు విధిస్తామన్నారు. ఇప్పటికే పటాన్ చెరు సర్కిల్ లోని డివిజన్లలో అక్రమంగా చెత్త వేసిన వారిపై జరిమానాలు సైతం విధించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు మారకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీస ఎకుంటామని పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్ హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ల ప్రజల ందరూ విధిగా తమ చెత్తను సేకరించి వాహనాలకు అందిం చాలని సూచించారు. లేనిపక్షంలో జిహెచ్ఎంసి కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని శానిటేషన్ సిబ్బంది, స్వయం సహాయక గ్రూపులకు సంబంధించిన ఆర్పీలు సంయుక్తంగా పట్టణంలోని ఇంటిం టికి తిరిగి చెత్తను పారవేసే విధి విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దాంతోపాటు పటాన్ చెరు పట్టణంలోలి ప్రధాన కూడళ్లలో జిహెచ్ఎంసి అధికారులు గుర్తించిన చెత్త పాయింట్ల వద్ద ప్రజలు చెత్తను వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దాంతోపాటు ప్రతి పాయింట్ వద్ద ముగ్గులు సైతం వేస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ రోడ్డు లో గల ఓ వైన్ షాప్ దగ్గర, గౌతమ్ నగర్ కాలనీ, శాంతినగర్, జెపి కాలనీలోని ఓ దేవాలయం వద్ద గల పాయింటు తో పటు అన్ని చెత్త పాయింట్ల వద్ద ఏ ఒక్కరూ అక్రమంగా చెత్త వెయ్యకుండా స్వయం సహాయక బందాల ఆర్పీలు, గ్రేటర్ సానిటేషన్ సిబ్బంది చాలా సీరియస్ గా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రి జవానులు పవన్ కుమార్, మహేష్, జిహెచ్ఎంసి వర్కర్ సాయికుమార్, వాడి ఇంచార్జ్ భరత్, ఆర్పీలు ఎల్.సునీత, విజయలక్ష్మి, సత్యవతి, మాధవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-పటాన్‌చెరు



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శనివారం పటాన్ చెరు మండలం పాశ మైలారం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పాఠశాల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టా లన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆమె తెలిపారు.చేపడుతున్న పనులన్ని నాణ్యతగా ప్రమాణాలు కలిగి వుండాలన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు డిఈ రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ పీపీ రాథోడ్, హెచ్ ఎం లింబాజీ, ఇంజినీరింగ్ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతా

- ఈవీఎంల పై ప్రత్యేక నిఘా
- వేర్వేరుగా కౌంటింగ్ సిబ్బందికి,పోలింగ్ ఏజెంట్స్ కి మార్గాలు
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్ఓ, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-పటాన్‌చెరు



స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రతతో పాటు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఆర్వో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో జూన్ 4న జరుగనున్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలోని భద్రత ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లను ఒక్కొక్కటిగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శని వారం పరిశీ లించారు. కేంద్రం వద్ద పోలీస్ భద్రతను, సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ రికార్డు లను, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ ను, స్ట్రాంగ్ రూమ్ కంట్రోల్ రూమ్ రికార్డులు, కంట్రోల్ రూమ్ రికార్డు లను ఆమె పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కట్టుదిట్ట మైన ఏర్పాట్ల తో పాటు, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బంది కి సూచించారు.కౌంటింగ్ కేంద్రంలో బారికేట్లు ఏర్పాట్లు పూర్తయ్యాయని ,కౌంటింగ్ సిబ్బందికి ,పోలింగ్ ఏజెంట్స్ కి వేరువేరుగా మార్గాలు సిద్ధం అయ్యా యని ఆర్,బి, ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు తెలి పారు. ఈ కార్యక్రమంలో కంగ్టి తహసీల్దార్ విష్ణు సాగర్, ఆర్,బి డిప్యూటీ ఈఈ రవీందర్, సెర్వెయర్ కోటేశ్వరావు, డీఎస్పీ సత్తయ్య, సిఐ నయీముద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారిన పోలీసు స్టేషన్స్ ఫోన్ నెంబర్స్..

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ప్రతి పోలీసు స్టేషన్.కు కొత్త సిమ్స్ అలర్ట్ చేసామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు.ఈ సందర్భ ంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలను అందించేం దుకు జిల్లాలో గల 29 పోలీసు స్టేషన్‌లలో ఉన్న లాండ్ ఫోన్ స్థానంలో కొత్త సిమ్స్ అలర్ట్ చేయడం జరిగిందని వివరించారు. వాతావరణంలో సంభ వించే మార్పులైన ఈదురు గాలులు, వర్షం, తదితర కారణాల వలన లాండ్ లైన్ కనెక్షన్ కట్ అవడం వల్ల ఆపద సమయంలో పోలీసులను, సంప్రదిం చలేక సామా న్య ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయ్యారని, ఈ ఇబ్బందులను అదిగమించడానికై పాత లాండ్ లైన్ ఫోన్ స్థానంలో కొత్త సిమ్స్ అలర్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నందు విధుల్లో వున్న డ్యూటి ఆఫీసర్ వద్ద ఈ ఫోన్ ఉంటుందని, ఈ ఫోన్ నెంబర్స్ 24x7 జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

మారిన ఫోన్ నెంబర్స్ పోలీసు స్టేషన్ వారీగా..

సంగారెడ్డిటౌన్ పీఎస్	8712661830	గుమ్మడిదల పీఎస్	8712661844
సంగారెడ్డిరూరల్ పీఎస్	8712661831	హత్నూరా పీఎస్	8712661845
ఇంద్రకరణ్ పీఎస్	8712661832	జహీరాబాద్‌టౌన్ పీఎస్	8712661846
సదాశివపేట్ పీఎస్	8712661833	జహీరాబాద్‌రూరల్ పీఎస్	8712661847
కొండాపూర్ పీఎస్	8712661834	కోహిర్ పీఎస్	8712661848
మునిపల్లి పీఎస్	8712661835	చిరాగ్‌పల్లి పీఎస్	8712661849
జోగిపేట్ పీఎస్	8712661836	హద్నూర పీఎస్	8712661850
పుల్కల్ పీఎస్	8712661837	ఝరాసంఘం పీఎస్	8712661851
వట్‌పల్లి పీఎస్	8712661838	రాయికోడ్ పీఎస్	8712661852
పటాన్చెరు పీఎస్	8712661839	నారాయణఖేడ్ పీఎస్	8712661853
బానూర్ పీఎస్	8712661840	మనూర్ పీఎస్	8712661854
ఐడిఏబొల్లారం పీఎస్	8712661841	నాగలిగిద్ద పీఎస్	8712661855
అమీన్పూర్ పీఎస్	8712661842	కంగ్టి పీఎస్	8712661856
జిన్నారం పీఎస్	8712661843	సిర్గాపూర్ పీఎస్	8712661857
		కల్హేర్ పీఎస్	8712661858

లోక్ అదాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం



వచ్చేనెల 8న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ లోక్ అదాలత్‌ను పునస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి క్రిష్ణ సూచించారు. ఝరాసంగం మండల తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజలకు చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోటారు వాహనాల చట్టం, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, లోక్ అదాలత్, ఉచిత న్యాయ సేవా సహాయంపై అవగాహన కల్పించారు. ఎవరికైనా న్యాయ పరమైన ఏ సందేహాలుంటే.. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ కార్యాలయాన్ని గానీ, న్యాయవాదులను గాని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, నయాబ్ తహసీల్దార్ యాసిన్, రెవెన్యూ అధికారి రామారావు, స్థానిక రైతులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా నారద జయంతి

హాజరైన జర్నలిస్టులు, ప్రముఖులు

నవతెలంగాణ-రామచంద్రాపురం



సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం దేవర్షి నారద జయంతి కార్యక్రమాన్ని ఎల్ఐజి లోని గణపతి సచిదానందా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకర్మంలో పటాన్‌చెరు, బీర్మగూడ రామచంద్రాపురంకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా జర్నలిస్టు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచార ప్రముఖ్ బోయిని శ్రీనివాస్ మాట్లాడారు. ది ఆర్గనైజర్ వార పత్రిక దక్షిణ మధ్య బ్యూరో చీఫ్ కుంటి సురేందర్ మాట్లాడుతూ జాతీయ వాద జర్నలిజం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం అని చెప్పారు. సమాచార భారతి జాయింట్ సెక్రటరి ఉప్పల ప్రదీప్ మాట్లాడుతూ నారద మహర్షి జయ ంతి ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం నగర ప్రచార ప్రముఖ్ అరవిందర్, నగర ప్రచార ప్రముఖ్ మనోజ్ మరియు జర్నలిస్టులు, ప్రముఖులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి రూ.25 వేల బహుమానం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం రంజోల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని శిరీషకు 1000 కి 990 మార్కులు సాధించి స్టేట్ లో మూడో ర్యాంకు సాధించినందుకు సొసైటీ నుంచి 25 వేల రూపాయలు బహుమానంగా ఇవ్వడం జరి గింది. రీజనల్ కోఆర్డినేటర్ భీమయ్య తెలిపారు. శనివారం పెద్దలోడి గ్రామం మునిపల్లి మండలంలో శిరీష తండ్రి శేఖర్, తల్లి లీలావతి వ్యవసాయం చేస్తూ, కూలి పని చేస్తూ , జీవనం సాగిస్తున్నారు. తన కూతురు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినందుకు, సొసైటీ నుంచి విద్యార్థి చదువులకు 25 వేల రూపాయలు బహుమతిగా వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. తన కూతురు గొప్ప స్థాయిలో ఉండాలని, అందరికీ ఆదర్శంగా ఎదగాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి లలితమ్మ , కళాశాల బందం విద్యార్థిని అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

మునిపల్లి ఇంచార్జి డాక్టర్‌గా మనుజ

నవతెలంగాణ-మునిపల్లి



మండల కేంద్రమైన మునిపల్లి పీహెచ్‌సీ ఇంచార్జి డాక్టర్ గా మనుజ బాధ్యతలు స్వీకరించారు. ఈమె కోహీర్ పీహెచ్‌సీ డాక్టర్‌గా పని చేస్తున్నారు. కాగా ఇప్పటి వరకు మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రండాక్టర్‌గా పని చేసినడాక్టర్ సంధ్యారాణి ప్రస్తుతి సెలవుల కారణంగా లీవ్‌లో ఉన్నారు. ఆమె స్థానంలో మనుజ బాధ్యతలు స్వీకరించారు.

సీఐటీయూ ద్వారానే కార్మికుల సమస్యలకు పరిష్కారం

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య

నవతెలంగాణ-పటాన్‌చెరు



సీఐటీయూ ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని ఐలా భవన్‌లో శనివారం జరిగిన నియోజవర్గ స్థాయి సీఐటీయూ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాద శక్తులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ చేసిన అభివృద్ధి గురించి ఓట్లు అడగలేదన్నారు. మోడీ ప్రభుత్వం గత పదేండ్లలో అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కార్మికుల సమస్యలు సీఐటీయూ ద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. దేశంలో నిరంతరం కార్మికుల కోసం పాటుపడుతున్న సంఘం సీఐటీయూ మాత్రమే అన్నారు. మతోన్మాద శక్తులు ఓడితేనే దేశానికి విముక్తి అని.. కాబట్టి కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పీ.పాండురంగారెడ్డి, జిల్లా నాయకులు నాగేశ్వర రావు, వివిధ పరిశ్రమ నాయకులు అనంతరావు ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, జయకుమార్, పెంటయ్య, వీరన్న, శ్రీధర్, వెంకటేష్, మల్లేష్, సురేందర్ రెడ్డి,జయ రాము, నర్సింగరావు, విష్ణు తదితర కార్మికులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



నవతెలంగాణ-పుల్కల్

ఫర్టిలైజర్ యజమానులు రైతులను ఆసరా చేసుకొని నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణం లైసెన్స్‌ను రద్దు చేస్తామని పుల్కల్ ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి చైతన్య హెచ్చరించారు. మండల పరిధిలోని బొంగులూరు గ్రామంలో శనివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 25 నుంచి 30 వరకు రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతులు విత్తనాలను కొనేముందు ఆ బ్యాగులు లూజుగా ఉంటే కొనొద్దన్నారు. నిండుగా ఉన్న సంచులను మాత్రమే కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ వద్దనే వరి విత్తనాలు గానీ, జనుము విత్తనాలు గానీ ప్రభుత్వం నిర్ణ యించిన ధరకే కొనుగోలు చేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఫర్టిలైజర్ షాపుల యజమానులు అవినీతికి పాల్పడితే ఆ విషయాన్ని తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఓ నరసింహారావు, ఏడీఏ అరుణ, ఎంఏఓ చైతన్య, ఏఈఓ మనిషా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-నార్సింగి


కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని, హత్యా రాజకీయాలు మానుకోవాలని ఎంపీపీ చిందం సబితా రవీందర్ అన్నారు. రామాయంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ గజవాడ నాగరాజుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన పోచమ్మ గణేష్ చేసిన హత్యా ప్రయత్నం చేయడంపై సబిత స్పందించారు. ఎంపీపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించినా, ఏ పార్టీ కార్యకర్తపైనా ఎలాంటి ప్రతీకార చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హత్యా, ప్రతీకార రాజకీయాలు చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని, తాము రాష్ట్ర ప్రజల సంక్షేమం తప్ప ఇతరత్రా విషయాలను పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం సరి కాదని, తాము భయపడే ప్రసక్తి లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నీచ రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. గజవాడ నాగరాజుపై హత్యా ప్రయత్నం చేసిన గణేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీల నిర్వహణపై ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట







గ్రామపంచాయతీల నిర్వహణ మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు. శనివారం ఆయన పెద్దశంకరంపేటకు వచ్చిన సందర్భంగా పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్, పల్లెక్రీడా ప్రాంగణం, వననర్సరీలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆస్తులైన వీటిని సక్రమంగా వినియోగించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని వీటి నిర్వహణ తీరును ఆన్లైన్లో ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు, కంప్యూటర్ ఆపరేటర్ నందు తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ కట్టించడం లేదు

- మోరీ తీయించడం లేదు
- పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు
- ఇప్పుడైనా దళితవాడ డ్రైనేజీ ని కట్టించాలని వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట



రాష్ట్ర ప్రభుత్వం దళిత వాడల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తున్నది. మండల కేంద్రంలోని దళితవాడలో చిలుకలమ్మ గుడి నుంచి నేషనల్ హైవే రోడ్డు వరకు డ్రైనేజీ కట్టించాలని ఎన్నోసార్లు పాలకులకు అధికారులకు మొర పెట్టుకోవడం జరిగింది. గతంలో ప్రభుత్వాలు కట్టిస్తామని మాట ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. మండల కేంద్రంలోని మురికి నీరు అంతా దళితవాడకే చేరుకుంటుంది. మురికి నీరు అంతా జామై మోరీలు శుభ్రం చేయకపోవడంతో ఈగలు దోమలు విపరీతంగా ఇళ్లలోకి వస్తున్నాయి వాటి ద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురికి కాలువను శుభ్రం చేయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొనుగోలు చేసిన ఎరువులకు రసీదు పొందాలి

నవతెలంగాణ-టేక్మాల్



రైతు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులకు రసీదును తీసుకోవాలని శంకరంపేట ఏడి ఏ రాంప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని బోడగట్టు, కమ్మరికత్త, ఎలుపుగొండ, తంప్లూర్,సర్మ న్ కుంట తండా, కుసంగి, మల్కాపూర్, హసన్ మొహమ్మద్ పల్లి, ఎక్లాస్ పూర్, గ్రామాలలో ఈ వానాకాలం సీజన్ కు సంబందించి విత్తనాలు కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ , బిల్లులను పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అదీకృత డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. లూజుగా ఉన్న సంచులలో విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్,, వ్యవసాయ విస్తరణ అధికారులు ఇంద్రయ్య, మంజుల, మీనా, ప్రవీణ్, పంచాయతి కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-పెదశంకరంపేట

మండల పరిధిలోని పలు గ్రామాల్లో విత్తనాలు కొనుగోలుపై శనివారం అవగాహన కల్పించారు. బుజ్రాన్ పల్లి, గోపని వెంకటాపూర్, దానంపల్లి శివ్వయిపల్లి, ఆరెపల్లి, చీలపల్లిలో విత్తన కొనుగోలులో రైతు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ విస్తరణ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదికారులు మాట్లాడుతూ విడిగా ఉన్న విత్తనాలు కొనవద్దని, ఆర్. పి ధరకే కొనాలని, డీలర్ నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వాటిని పంట కాలం ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ఆదీకృత దుకాణంలోనే కొనుగోలు చేయాలనే పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు స్వాతి, సుభాష్, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

భగవంతుడి స్మరణ ముక్తికి మార్గం



నవతెలంగాణ-పాపన్నపేట

శ్రీ ఉమా కేదారేశ్వర క్షేత్రం నాగసానిపల్లి గ్రామంలో ప్రతి మాసం జరిగే పూజా కార్యక్రమంలో శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొన్నారు. స్వామి వారు మాట్లాడుతూ ప్రతినిత్యం భగవంతుడి సేవ చేయటం వల్ల మంచి జరుగుతుందని అలాగే ప్రతి ఒక్కరి జీవనశైలిలో మంచి మార్పు ఉంటుందన్నారు. డాక్టర్ కావూరి శ్రీనివాస్ రాసిన ఏడుపాయల వన దుర్గ భవాని పుస్తకాన్ని స్వామివారు ఆవిష్కరించారు. వనదుర్గామాత స్థల పురాణం గరుడగంగ పురాణం చరిత్ర గంధం ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది. కార్యక్రమంలో రాజశేఖర్ శర్మ రామ్ శర్మ శ్యామ్ సుందర్ శర్మ నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న సెట్, భూమయ్య సెట్, అశోక్ సెట్, రవీందర్ సెట్, మహేందర్, సాయిబాబా, పార్శ శ్రీనివాస్, గ్రామానికి చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ -వెల్దుర్తి

రానున్న వర్షాకాలం సీజన్‌కు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని ధర్మారం మన్నె వారి జలాల్పూర్ ఉప్పులింగాపూర్ శెట్టిపల్లి కలాం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు అవగాహన కల్పించారు. మాసాయిపేట్ మండలంలోని లింగారెడ్డిపల్లి రామంతపూర్ గ్రామాల్లో రైతులతో వ్యవసాయ సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. లూస్ గా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి తీసుకున్న రసీదును తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.

రైతులకు విధిగా రశీదు ఇవ్వాలి

ఉమ్మడి మండలంలోని విత్తన డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడీఏ కౌడిపల్లి పుణ్యవతి మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు మాత్రమే అమ్మాలని రైతులకు తప్పకుండా రసీదు రాసి ఇవ్వాలని స్టాక్ రిజిస్టర్ ప్రతిరోజు అప్లోడ్ చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత వెల్దుర్తి మాసాయిపేట్ మండలాల్లోని డీలర్లు రైతులు పాల్గొన్నారు

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తిచేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రమేష్





నవతెలంగాణ-మెదక్

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 10వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ఆరా తీశారు. విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల్లో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలన్నారు. రానున్న హరితహారంలో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మరమ్మతులు పూర్తి కాగానే వైట్‌వాష్ వేయించాలన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల ఫోటోలు పనులు ప్రారంభించడానికి ముందు, పనులు జరుగుతున్న సమయంలోను, పనులు పూర్తి అయిన తరువాత మూడు రకాల ఫోటోలను భద్రపరచాలని పేర్కొన్నారు. జరుగుతున్న పనులకు ఎక్కడైనా ఆటంకాలు కలిగిస్తే తక్షణం ఎంపిడిఓలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు అలాగే కొనసాగితే తదుపరి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిల్లుల చెల్లింపులు జరిగిన ప్రతి పైసా లెక్కలు పక్కాగా ఉండాలని, చెల్లింపు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఇంకా చేపట్టాల్సిన పనులుంటే ప్రతిపాదనలు పంపాలని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతును మోసం చేస్తే కఠిన చర్యలు

- నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులను అరికట్టేందుకు చర్యలు
- మండలాల వారీగా ప్రత్యేక టాస్కోఫోర్స్ బృందాలు
- జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి



నవతెలంగాణ-మెదక్

ఆరుగాలం కష్టపడి పంటను పండించి ప్రతీ ఒక్కరి కడుపు నింపుతూ దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతును మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ బి.బాలస్వామి హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. కొందరు దళారులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులను అప్పుల అగాధంలోకి నెట్టేసి వారి కుటుంబాలను ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువులు కొనుగోలు, విక్రయాల పై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసిన, నాసిరకం ఎరువులను విక్రయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించడం అడ్డుకోవడం కట్టడి చేయడం, ఎక్కడి నుంచి సరఫరా చేస్తున్నారు, ప్రైమరీ కాంటాక్ట్, తదితర అంశాల పై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు వ్యవసాయ రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా తక్కువ ధరకు పత్తి, తదితర విత్తనాలు ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ఫర్టిలైజర్ షాప్‌లపైన ఆకస్మికంగా దాడులు చేసి ప్రతి షాప్‌ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి షాపుల యజమానులకు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు ఎవరైనా అమ్మితే వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. విత్తన, ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని సూచించారు.

స్వయం సంఘాలను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ-పాపన్నపేట: స్వయం సంఘాలు స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం బాగుందని జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాపన్నపేట మండలం లోని యూసుఫ్ పేట్ మహిళా స్వశక్తి యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే స్కూల్ యూనిఫామ్ లను మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులచే కుట్టించడం జరుగుతుంది. మహిళలతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఫీజుల నియంత్రణ బాధ్యత ప్రభుత్వానిదే

- శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాటం చేయాలి
- మెదక్ సిటిజన్ ఫోరమ్ అధ్యక్షులు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

ఏటా పెరుగుతున్న ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజులను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని మెదక్ సిటిజన్ ఫోరమ్ అధ్యక్షులు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ-ఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఫీజుల నియంత్రణ - అవశ్యకత అనే అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యారంగంపై అనేక అంశాలు చర్చకు రావడం జరిగిందన్నారు. ఫీజుల నియంత్రణ అంశం రావడమంటే కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల సంఖ్య పెరిగిందని అర్థం చేసుకోవచ్చన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండేవారని, ప్రస్తుతం 60 శాతం ప్రయివేట్, 40 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకే కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు పెరుగుతున్నాయని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రజలు, ప్రభుత్వ నియంత్రణ లేదని తెలిపారు. యజమానులే రాజకీయ నాయకులుగా ఎదగడం మూలంగా కార్పొరేట్, ప్రయివేట్ కళాశాలల పెత్తనం పెరుగుతోందన్నారు. ప్రతి ఏటా ప్రైవేట్ విద్యా సంస్థలలో 20 శాతం ఫీజులు పెంచుతున్నట్లు తెలిపారు. దీన్ని కంట్రోల్ చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. విద్యాసంస్థలు ప్రారంభం అవుతున్నాయని, ఇప్పటికే చర్యలు చేపట్టాల్సి ఉండాల్సిందని తెలిపారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాలని, 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను ఇవ్వాలన్నారు. బెస్ట్ అవైలేబుల్ స్కూల్ కింద పిల్లల అడ్మిషన్లు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితేనే ప్రయివేట్ పాఠశాలలు నిర్వీర్యం అవుతాయని స్పష్టం చేశారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే కాకుండా వారి చదువు బాధ్యతలు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ప్రభుత్వం వెంటనే టీచర్ల ఖాళీల భర్తీపై చర్యలు చేపట్టాలని, మౌలిక వసతులతో పాటు టీచింగ్ ఫ్యాకల్టీ ఉండాలన్నారు. శాస్త్రీయ విద్యా విధానంకోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం జిల్లా నాయకులు దయాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినకర్, వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి పద్మారావు, మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గీత, మాజీ నాయకులు సురేందర్, నాగరాజు, నాయకులు సత్యం, ప్రభూ తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో నిజాంపేట మండల కేంద్రం

- సబ్ స్టేషన్‌లో ఎల్‌సిలు ఇవ్వడం లేదనే కుంటి సాకులు
- గల్లీలో వెలగని వీధిలైట్లు చిమ్మ చీకట్లో ప్రజలు
- పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది



నవతెలంగాణ-నిజాంపేట

పట్టణాలే కాకుండా పల్లెలు కూడా కాంతి వెలుగులతో వెలగాలని ప్రభుత్వాలు కృత నిశ్చయంతో ఉన్నప్పటికీ గ్రామస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాలలో కూడా వీధిలైట్లు లేక చిమ్మన చీకట్లోనే మగ్గుతున్నాయని చెప్పొచ్చు. రాత్రి అయ్యిందంటే సరి ఏ గల్లీలో చూసినా లైట్లు వెలగవు ఎక్కడ చూసినా చిమ్మ చీకట్లో అంధకారంలో నిజాంపేట ఉన్నదని చెప్పొచ్చు. గ్రామపంచాయతీ అధికారులను వీధిలైట్లు వేయించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైట్లు లేకపోవడంతో పాములు తేళ్లు వచ్చి ప్రజలను కాటేసే ప్రమాదాలు ఉన్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొద్ది రోజుల లోనే వర్షాకాలం ప్రవేశిస్తున్న సందర్భంలో ఉరుములు మెరుపులు గాలి దుమారాలు వచ్చాయంటే ఇంకా ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ఎలాగైనా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవాలని లేకుంటే ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీ అధికారులను వివరణ కోరగా వీధిలైట్లు వేయాలంటే సబ్ స్టేషన్ వారు ఎల్సి ఇవ్వడం లేదంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు వీధిలైట్లు వేయాలనుకుంటే శుక్రవారం24తేది రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంటు ఉండదని మరమ్మతులు చేయడం జరుగుతుందని పత్రికా ప్రకటనలు ఇచ్చినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు స్పందించకపోవమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు వీధిలైట్లు వేయాలనుకుంటే ఆ సమయంలో వేయొచ్చు కదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కూడా వీధిలైట్లు వెంటనే వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండలంలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలలు

నవతెలంగాణ-నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం పాఠశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగింది. మండలంలో మొత్తం 31 ప్రభుత్వ పాఠశాలలకుగాను 19 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఎంపిక కావడం జరిగిందని మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. నంద గోకుల్ పాఠశాలకు 8.44 లక్షలు, నస్కల్ హరిజనవాడ పాఠశాలకు 2.70, రాంపూర్ 3.45, నగరం 3.44, నందిగామ 1.25, నిజాంపేట్ హరిజనవాడ పాఠశాలకు 2.37, బచ్చు రాజు పల్లి 1.91 తిప్పనగుల్ల 5.85, రజాక్ పల్లి 4.65, సౌకత్ పల్లి 3.95 కాసిం పూర్ తాండ 3.89, షౌకత్ పల్లి తండా 2.84, వెంకటాపూర్ తండా 2.56, కల్వకుంట హరిజనవాడ 3.56, నార్లాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ 10.10లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల పాఠశాలల్లో పనులు చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలు జూన్ 12న పునః ప్రారంభమవుతాయని ఆలోగా పనులు పూర్తి చేయబడతాయన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

నవతెలంగాణ-నిజాంపేట



కసరత్ కర్నేసే తందృస్తి అచ్చా రైతాహై అనగా వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామనేదానికి నిదర్శనంగా మండల కేంద్రానికి చెందిన యువకులు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు వ్యాయామం చేస్తున్నారు. పలు రకాల ఆసనాలను వేస్తున్నారు. పద్మాసనం శీర్షాసనాలు వేస్తూ పలువురిని ఆకర్షిస్తున్నారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం కోసం, ఎవరికి తోచిన విధంగా వారు విరాళాల రూపంలో రూ.5000ల నుంచి 15 వేల వరకు విరాళాలు ఇస్తున్నారు. మన ఆరోగ్యం మనకోసం అనే కాన్సెప్ట్‌తో యువత ముందుకు వచ్చి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంలో యువత నిమగ్నమైనారు. ఆరోగ్యం బాగాలేక దావఖానాలలో లక్షలకు లక్షలు ఖర్చు పెడుతున్నామని అయినప్పటికీ రోగాలు పోవడం లేదు. అందుకే ప్రతిరోజు 1, 2 గంటలు వ్యాయామం చేసినట్లయితే మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటది అంటున్నారు. త్వరలోనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి గ్రామస్తులందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం కోసం శక్తి వంచన లేకుండా అవగాహన కల్పిస్తామంటున్నారు.

అక్రమ నిర్మాణాలు ఆపేదేట్ల

- గ్రామ తీర్మానాలకు తిలోదకాలు
- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు
- అక్రమ నిర్మాణాలు ఆపాలని గ్రామస్తుల వేడుకోలు

నవతెలంగాణ- నిజాంపేట



దాదాపు సంవత్సరం క్రితం మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లను తొలగించాలని గ్రామపంచాయతీ అధికారుల సమక్షంలో తీర్మానాలు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానాలు చేయడం జరిగింది. సిసి రోడ్డు వేసి డ్రైనేజీలు కూడా కట్టించడం జరిగింది. కానీ గ్రామంలో కొందరు రోడ్డుకు ఆనుకొని గద్దెలు కడుతున్నారని, డ్రైనేజీ పైకి బిల్డింగు వచ్చే విధంగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు ఆపాలని గ్రామస్తులు కొందరు ఎదురు తిరగడం కూడా జరిగింది. ఇలా నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో గ్రామంలో లారీలు బస్సులు తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని అందుకే సంబంధిత అధికారులు వెంటనే అక్రమ నిర్మాణాలను ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామంలో రోడ్డుపై, నాలాలపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని, నిర్మాణాలు చేపట్టిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ కార్యదర్శి మమతను వివరణ కోరగా ఒకే ఒక్క వ్యక్తి నిర్మాణం చేస్తున్న మాట వాస్తవమేనని వెంటనే నోటీసులు ఇవ్వడం కూడా జరిగిందని ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వమన్నారు. ఈ విషయాన్ని పై అధికారులకు కూడా వివరిస్తామన్నారు.

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- ఎన్నం రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్సింగి



రైతుల వద్ద నుంచి ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే వడ్ల కొనుగోళ్లు దాదాపు పూర్తి అయ్యాయని, త్వరలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు.ఆగస్ట్ 15 లోపు రెండు లక్షల ఋణ మాఫీ ఖచ్చితంగా చేసి తీరుతుందని, ఇతర పార్టీల నాయకుల మాటలను నమ్మి రైతులు అయోమయానికి గురి కాకూడద ని అన్నారు.సోనియా గాంధీ తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజల చిర కాల వాంఛను తీర్చారన్నారు. రాష్ట్ర ప్రజలు కలిసి కట్టుగా సాధించుకున్న బంగారు తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి అనే ముసుగులో దోచుకుని అప్పుల తెలంగాణగా మిగిల్చారని మండి పడ్డారు. ఇక బీఆర్ఎస్ కు కాలం చెల్లిందని, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ గడ్డపై, రాష్ట్రంలోని అన్ని లోక్ సభ స్థానాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

గాలివాన బీభత్సం

- నివాస రేకుల ఇళ్లు, విద్యుత్ స్థంబాలు, భారీ చెట్లు నేలమట్టం
- మరమ్మతులు చేపడుతున్న విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-కొల్చారం





మండలంలోని పలుగ్రామాల్లో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. వీచిన గాలులకు, కురిసిన వర్షాలకు పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, భారీ చెట్లు నేలకొరిగాయి. నివాస రేకుల పైకప్పులు లేచిపోయాయి. ప్రధానంగా పైతర గ్రామంలో వీచిన గాలులకు విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, చెట్లు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం గాలుల ప్రభావంతో స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలవాలడంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో విద్యుత్ శాఖ అధికారులు పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. అలాగే పలుచోట్ల రోడ్లకు ఇరువైపులా చెట్లు నేలకొరిగాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. విద్యుత్ అధికారులు శనివారం ఉదయం నుంచే మరమ్మత్తు పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇదిలావుండగా తుక్కాపూర్ గ్రామంలో చిన్నలచిగారి ధానయ్య, బాల సుగుణమ్మ ల నివాస ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధితుల ఆర్థిక సహాయం కోసం ఉన్నతాధికారులకు నివేదికను పంపుతామని తెలిపారు. అదృష్టవశాత్తు ఎవ్వరికీ ఏమీ కాలేదని తెలిపారు. అధికారుల వెంట తుక్కాపూర్ ఆంజనేయులు, గంగయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్

నవతెలంగాణ-మద్దూరు



వరంగల్, ఖమ్మం, నల్లగొండ, పట్టబద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంతో. కలిసి పట్టభద్రుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేశం, నాయకులు బిక్షపతి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ఎస్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ఎస్పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి విద్యుత్ శాఖ అధికారులను కోరారు. టీఎస్‌యుఈఈయు - సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డి ఈ మహేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అన్మాండ్ కార్మికుల, పీస్ రేట్ కార్మికుల, ఆర్టిజన్స్‌లు, ఉద్యోగుల, ఇతర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కైలాసం, డివిజన్ అధ్యక్షులు భాస్కర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరాజు, సుధాకర్, రామ్ రెడ్డి, ప్రభాకర్, రామ్ రెడ్డి, వినయ్ రెడ్డి, విష్ణు, సందీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చేర్యాల



రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను కోరుతున్నామని టీఎస్ఆర్‌జేసీ జిల్లా సమన్వయ అధికారి బి.అశోక్‌బాబు తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులై ఆసక్తికల బాల బాలికలు ఈ నెల 31వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉచిత విద్య, వసతి, పుస్తకాలతోపాటు ఇతర సదుపాయాలు కల్పించబడుతాయని పేర్కొన్నారు. పూర్తివివరాల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టీఎస్ డబ్ల్యుఆర్ ఈ ఐ ఎస్.ఎసి.ఇన్ వెబ్సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

వాకింగ్‌కు వెళ్లిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-మర్కుక్



వాకింగ్‌కు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మర్కుక్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మర్కుక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నీలం రమేష్ (36) ప్రతిరోజు ఉదయం వాకింగ్‌కు వెళ్లేవాడు. శనివారం ఉదయం గ్రామంలోని పంప్ హౌస్ రోడ్డులో వాకింగ్ వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకున్న దర్యాప్తు చేపట్టారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల పలు విత్తన దుకాణాలను ఎస్సై చంద్రమోహన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులను, బిల్ బుక్కులను, స్టాక్ రిజిస్టర్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. అలాగే రైతు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. ప్రతి డీలరు స్టాకు, ధరల బోర్డును దుకాణం ముందు ప్రదర్శించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు అమ్మడంగాని లేదా ఎంఆర్పి ధరకు మించి అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. దుకాణ యజమానులు ఏవైనా దుశ్చర్యల కు పాల్పడితే చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు. రైతులను మోసం చేస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చుటకు అవగాహన

నవతెలంగాణ-నంగునూరు



జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీలకు మహిళలకు నంగునూరు గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చుటకు శనివారం అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా ప్రకృతి సిద్దంగా లభించే మోతుకు ఆకులతో ఒక్కొక్కరు రెండు విస్తరాకులు కుట్టి, విస్తరాకుల వలన కలిగే ప్రయోజనాలను ప్లాస్టిక్ వల్ల వచ్చే రకరకాల వ్యాధులు, నష్టాలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింగరావు, కారోబార్ అశోక్ కుమార్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొనగా పంచాయతీ కార్యదర్శిని, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయితి సిబ్బందిని అభినందించారు.

200 మందికి భద్రాచల ముత్యాల తలంబ్రాలు

నవతెలంగాణ-గజ్వేల్



శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం భద్రాచల దేవస్థానం వారి ముత్యాల తలంబ్రాలను కేసరి హనుమాన్ దేవాలయంలో 200మంది భక్తులకు తలంబ్రాల విశిష్టత, వాటి పవిత్రత తెలియజేసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు భద్రాచల ముత్యాల తలంబ్రాలు కావాలంటే భద్రచలం వెళ్తేనే దొరికేవని నేడు రామకోటి సంస్థ చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి 100కిలోల ముత్యాల తలంబ్రాలను ఇవ్వడం రామభక్తికి నిదర్శనమన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీకి రామకోటి సంస్థ శ్రీకారం చుట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో కేసరి హనుమాన్ దేవాలయ అధ్యక్షులు నాయిని ప్రతాపరెడ్డి, దోమకొండ శ్రీనివాస్, అత్తెల్లి ప్రవీణ్, రాంమల్లారెడ్డి, ఎస్వీఆర్ నరేష్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు ఓట్లు వేసి గెలిపించాలని శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఒకటవ వార్డులో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి సంజీవులు, సీనియర్ నాయకులు కొమ్ము నర్సింగరావు, పుర్మ ఆగంరెడ్డి, ముస్త్యాల కిష్టయ్య, దాసరి శ్రీకాంత్, ఎండీ. ఖాజా, నీలం సన్నీ, అంబాల రాము గౌడ్, పొతుగంటి ప్రసాద్ ఐత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతుల జీవనంలో మార్పు రావాలి

- స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్
- మండలంలో ఘనంగా స్వేరోస్ విక్టరీ డే దినోత్సవం
- ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలకు సన్మానం



నవతెలంగాణ-బెజ్జంకి

పరాజిత జాతుల జీవన విధానంలో మార్పు రావాలని..మార్పు మొదలైనప్పుడే విజయాన్ని పొంది సమాజంలో గుర్తింపు పొందుతామని స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్ అన్నారు. శనివారం స్వేరోస్ నెట్ వర్క్ జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు అధ్వర్యంలో మండల కేంద్రంలో స్వేరోస్ విక్టరీ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ సిబ్బందికి పండ్లు, స్వీట్స్ పంపిణి చేశారు. అనంతరం పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలు బండిపల్లి శ్రీజ,యాలాల భువన కృతిని శాలువాతో సన్మానించి జ్ఞాన యోద పుస్తకాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అదిరోహించి భారత దేశ పతాకంతో పాటు స్వేరోస్ జెండాను నిలిపి దేశ ప్రతిష్టతను ప్రపంచ దేశాలకు చాటిన మాలవత్ పూర్ణ, ఆనంద్‌లను స్పూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలువాలని విద్యార్థినిలకు ఉప్పులేటి బాబు సూచించారు. జిల్లా నాయకులు చిలుముల మోహన్ స్వేరో, మాంకాలి భూపేందర్, ఉప్పులేటి శ్రీనివాస్,బెజ్జంకి శ్రీనివాస్, బోనగిరి రాఘవ నవనీత్ కుమార్ స్వేరో, బోనగిరి సిద్దు స్వేరో తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అశ్రద్ధ.. ప్రజల అవస్థలు

- తొర్నాలలో తలెత్తిన నీటి ఎద్దడి
- భగీరథ నీరు సరఫరా అవ్వదు..ఖాళీగా మినీ ట్యాంకులు
- అధికారులకు విన్నవించినా స్పందించని వైనం
- ఖాళీ బిందెలతో కాలనీవాసుల నిరసన

నీటి సమస్య తీర్చాలని ఆవేదన

నవతెలంగాణ-సిద్ది పేటరూరల్

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నల గ్రామంలో గత నెల రోజుల నుంచి తాగు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం ఖాళీ బిందెలతో మినీ ట్యాంక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రభుత్వం ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇస్తూనే ప్రత్యామ్నాయంగా బోర్ల ద్వారా మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి గ్రామస్తులకు నీటిని అందజేస్తున్నారు. కానీ తోర్నాల గ్రామంలో భగీరథ నీళ్లు రెండు మూడు బిందెల కంటే ఎక్కువ రాకపోవడంతో మినీ ట్యాంకుల ద్వారా అవసరాలు తీర్చుకుంటున్నారు. గత 20 రోజుల నుంచి నీళ్లు రాక, మినీ ట్యాంకులో నీళ్లు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది ఎదుర్కోవల్సి వస్తుంది. కొద్దిపాటి వచ్చే మిషన్ భగీరథ నీళ్లు తమ అవసరాలకు సరిపోవడం లేదని ప్రత్యామ్నాయంగా మినీ ట్యాంకుల ద్వారా నీటి సౌకర్యాన్ని కల్పించాలని పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లగా మోటర్లు కాలిపోయాయని, మరమ్మత్తుల కోసం రిపేరుకు ఇచ్చామని, డబ్బులు లేవని అంటున్నారని కాలనీవాసులు తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే నేరుగా ప్రజలకు సేవలు అందించేవారు. సర్పంచ్ పదవి ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ అధికారులను ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శి ద్వారా ప్రజలకు సేవలు కొనసాగిస్తున్నారు. కానీ గ్రామంలో స్పెషల్ అధికారి పంచాయతీ సెక్రెటరీ ప్రజల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలకు జీవనాధారమైన నీటిని ప్రజలకు అందకుండా చేస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడ్డారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా గ్రామంలో అంతట నీళ్లు వస్తున్నాయి కానీ ఎస్సీ కాలనీలో కొంచెం నీళ్లు తక్కువగా వస్తున్నాయని మినీ ట్యాంకుల ద్వారా నీళ్లు అందిస్తున్నామని మోటర్లు కాలిపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందని మోటర్లు రిపేరుకు ఇచ్చామని వాటిని మరమ్మతులు చేపట్టి కాలనీ వాసులకు నీరు అందేలా చూస్తామని అన్నారు

ప్రజలకు ఎక్కడ నీటి ఎద్దడి తలెత్తకుండా సత్వరం చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ అదేశాలను బేఖాతరు చేస్తూ సిద్దిపేట రూరల్ మండల అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అయా గ్రామాల్లోని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారులు చిత్తశుద్ధితో పని చేసి ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కనీస త్రాగు నీరందించక అసమర్థత పాలన సాగిస్తోందని..త్రాగు నీరందించాలని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే త్రాగు నీరందించేలా సత్వర చర్యలు చేపడుతారో లేక ప్రభుత్వంపై ప్రజలకు మరింత వ్యతిరేకత తలెత్తేలా వ్యవహరిస్తారో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అలోచన చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.



మా దృష్టికి రాలేదు

మిషన్ భగీరథ ఏఈ ఆసిఫ్

గ్రామంలో నీటి సమస్య ఉందని తమ దృష్టికి రాలేదని ఒకవేళ తమ దృష్టికి వస్తే వెంటనే గ్రామానికి వెళ్లి పరిశీలించి మరమ్మతులు చేపడుతున్నాము. మండలంలో ఎక్కడ నీటి సమస్య లేకుండా ప్రజలకు నీరు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

పట్టించుకునే వారు లేరు



నీళ్లు రావడంలేదని ఎవరికి చెప్పినా పట్టించుకోవడంలేదని సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్తే పదవి లేదని అన్నారు. నెల రోజుల నుంచి నీళ్లు వస్తలేవని ఉన్న నీళ్లతోనే సరిపెట్టుకుంటున్నాము.

గ్రామస్తురాలు పద్మ

నీళ్లు లేక అవస్థలు



నీళ్లు రావడంలేదని గ్రామంలో ఒక్క అధికారి కూడా మా ఇళ్ల వైపు చూడరని మేము చెప్పినా పట్టించుకోరు. మేము ఎవరికి చెప్పాలో తెలియక ఉన్న నీటితో అవసరాలు తీర్చుకుంటున్నాము. దయచేసి అధికారులు చర్యలు తీసుకొని నీళ్లు వచ్చేలా చూడాలి.

గ్రామస్తురాలు మల్లవ్వ

విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని పలు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో రైతులకు విత్తన కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు 25వ తేది నుంచి 28వ తేది వరకు జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి యు.వసంతరావు శనివారం నాడు తెలియజేశారు. అందులో భాగంగా మండలంలోని నిర్మల్ నగర్, ఆలీ రాజ్ పేట్, వెంకటాపూర్ బిజీ, మునిగడప, గొల్లాపూర్, కొండాపూర్, బస్వాపూర్, ఎల్లాయిగూడ, వట్టిపల్లి, చాట్లపల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గొల్లపల్లి, వెంకటాపూర్ బిజీ, ఆలిరాజుపేటలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ వానాకాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలైన పచ్చి రొట్టెలు పంపిణీ, రైతు భరోసా, రైతు బీమా, పంటల బీమా, వేసవి దిక్కులు ప్రయోజనాలు, వరి కొయ్యలను తగలబెట్టరాదని, అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత ఏఈవోలు ఖలీల్, శరణ్య, భాను, కృష్ణమూర్తి, కిరణ్, సమత మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1) ముఖ్యంగా రైతులు ఎట్టి పరిస్థితుల్లో లూజుగా ఉన్న సంచులలో విత్తనాలను కొనుగోలు చేయరాదు.
2) రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదును తప్పనిసరిగా తీసుకోవాలి
3) విత్తన ప్యాకెట్టు, బిల్లు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి.
4) వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి
5) లేబుల్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలి.
6) విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ కాలం ముగిసిన తేదీ తప్పకుండా చూసుకోవాలి
7) గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని చెప్పారు.
8) ప్రతి విత్తన ప్యాకెట్ మీద జి ఈ ఏసి నెంబరు ఉందో లేదో చూసుకోవాలి.
9) దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు.

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనజీపేట్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని శేష శయన మాట్లాడుతూ.. రైతులు విత్తన కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. రైతులు తాము ఏ పంట వేసిన వ్యవసాయ అధికారికి సమాచారం అందజేసి పంట నమోదు ప్రక్రియను పూర్తిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ధర్మేంధర్, గ్రామ రైతులు నర్సింలు, రాములు, పెంటయ్య, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

వానాకాలంలో రైతులు కొనుగోలు చేసే విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు మద్దూరు ఏవో రామకృష్ణ తెలిపారు. మండలంలోని మర్మముల గ్రామంలో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు .



నవతెలంగాణ-గజ్వేల్

విత్తనాల కొనుగోలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ సూచించారు. శనివారం గజ్వేల్ మండలం కొడకండ్ల, శ్రీగిరిపల్లి గ్రామాల్లో రైతులు పనిచేస్తున్న చోటుకు వెళ్లి అవగాహన కల్పించారు. బోల్ గార్డ్ టు ప్యాకెట్ రూ 864 లు మాత్రమేనని ఆయన చెప్పారు. గ్రామాల్లో కొందరు వ్యక్తులు గజ్వేల్ ప్రాంతంలోని తీసుకపోయి విత్తనాల పాకెట్లను విక్రయించినప్పుడు వాటిని పరిశీలించి వాటిని ధరలు పరిశీలించి తీసుకోవాలని ఆయన కోరారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పక్క జిల్లాల నుంచి తీసుకువచ్చి లూజు విత్తనాలు విక్రయించినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏవో నాగరాజు, ఏఈఓలు గణేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామ రైతు వేదికలో శనివారం విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు తగు సలహాలు, సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏల్పుల ఐలయ్య, వర్దోలు వేణు చక్రవర్తి, తోకల మల్లేశం, పోతరబోయిన ఓజయ్య , వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట











ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, దేవేందర్, రాజేష్‌లు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనపూర్, లింగంపేట, బండారుపల్లి గ్రామాలలో శనివారం రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు ప్రారంభం లోపు అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-కొండపాక

పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులకు అందించేలా ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కొండపాక మండలంలోని బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పాఠశాల భవనాలు, విద్యుత్తు, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల మైనర్ రిపేర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర వసతులు సౌకర్యవంతంగా ఉంటేనే విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెడతారని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మైనర్ రిపేర్లను చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులతో పాటు అదనంగా ఇంకా ఏమైనా మైనర్ వర్క్స్ పెండింగ్లో ఉంటే అనుమతి తీసుకొని చేపట్టాలన్నారు. అదేవిధంగా పాఠశాలలు పున ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేలా వేగంగా ఏకరూప దుస్తుల కుట్టడం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాధికారి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ తిరుపతిరెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, రాగల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వరదరాజులస్వామి రథోత్సవం

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వరదరాజ్ పూర్‌లో గల వరదరాజులస్వామి రథోత్సవానికి మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలసి రథోత్సవంను ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదరాజులస్వామి అలయానికి ప్రభుత్వం 20 కోట్లు మంజూరు చేశారన్నారు.రాష్ట్రం ఎప్పుడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అలయాలకు పున:నిర్మాణాలు చేయటం జరిగిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకురాలు ఈటల క్షమిత, వేరు వేరుగా హజరై వరదరాజుల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ గోపాలకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెర నరేష్, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జగదేవపూర్ మండలాధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశం,వరదరాజ్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మాడమైన కిష్టయ్య, యువజన అధ్యక్షులు అంతని ప్రభాకర్ సీనియర్ నాయకులు బాబి ,బ్రహ్మానందరెడ్డి, పిట్టల మోహన్, రవీందర్ రెడ్డి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అంతని చంద్రయ్య, గ్రామ మత్స్యశాఖ చైర్మన్ అంతని నర్సింలు, వైస్ చైర్మన్ గొడుగు నర్సింలు, గ్రామ పెద్దలు రామకృష్టారెడ్డి, రాంరెడ్డి, హనుమంతు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తలు చిల్ల చందు, నరేష్, ప్రభుదాస్, వెంకటేష్, ఏ వెంకటేష్, శ్రీశైలం, రవి, ముత్యాలు, కిష్టయ్య, రెడ్డి మేన రామయ్య, రామస్వామి, మధు, ప్రభాకర్, భూషణం కైలాస, మూర కనకయ్య, శీను, తదితరులున్నారు.





IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT MEDAK.

O.S.No. 566 of 2023

Between :

Patlolla Bakkamma and 07 others ...Plaintiffs

AND

To whomsoever it may concern ...Defendant No-7

NOTICE

Please take notice that, the Plaintiffs are herein namely Patlolla Bakkamma, W/o. Late. Sri P. Bhadra Reddy, Aged about : 49 yrs, Occ: Agriculture, R/o. H.No.2-86, Marpally (V), Regode (M), Dist. Medak and 07 others are filed the above suit before this Hon'ble court for Declaration of suit schedule land i.e land in Sy.No. 150/1 extent Ac.08.09gts, situated at Marpally village of Regode mandal, Medak district as they are the owners , legal heirs and successors of deceased Bhadra Reddy & Veera Reddy , and so also correction of revenue entries , and the above suit is posted on 03- 06 - 2024 , before the above said court , and persons who are having any objections may appear either in person or through counsel, on the above said date, before the Hon'ble PRL.Junior civil Judge court at Medak .

// BY ORDER OF THE COURT //

Sd/-

S. SHIVA PRASAD
Advocate
Office: H.No. 5-6 ,
(V). Gadi peddapur,
(M). Alladurg,
Medak dist - 502 270
Cell: 81850 71345.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-వర్గల్

అనుమానాస్పద స్థితిలో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని గౌరారం పోలీసులు అరెస్ట్ చేశారు. గౌరారం ఎస్సై శివ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గౌరారం బస్టాప్ వద్దకు గంజాయి అమ్మడానికి ఓ వ్యక్తి వస్తున్నారనే సమాచారం రావడంతో పోలీసులు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను తనిఖీ చేశారు. బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద 30 గ్రాముల గంజాయి లభించింది. గంజాయి అమ్ముతున్న వ్యక్తి హైదరాబాద్‌లోని దుల్ పేట్‌కి చెందిన ఉమేష్ సింగ్‌గా గుర్తించారు. ఉమేష్ సింగ్ హైదరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని కొనుగోలు చేస్తూ గ్రామాల్లో అమ్ముతున్నాడని పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి 30 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కి తరలిస్తున్నట్లు గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి విక్రయం చేసినా, గంజాయి తాగుతున్న వారిని గుర్తించినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

నవతెలంగాణ 5

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 26 మే 2024 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గిల్ల ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1998 విద్యా సంవత్సరం విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తాము బోధించిన విద్య, క్రమశిక్షణతో ఉద్యోగ, ఇతర రంగాల్లో రాణించి సమాజంలో మంచి గుర్తింపుతో ఇతరులకు సహాయపడే స్థాయికి ఎదగడం గర్వనీయమని ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు, సరస్వతి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో తమకు విద్యను బోధించిన కృతజ్ఞతగా విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువ కప్పి ఆత్మీయ సన్మానం చేశారు.

నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దు

ఎర్రగుంటపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఏఈవో శివకుమార్



నవతెలంగాణ-కోహెడ

రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో రైతులకు విత్తన కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ కలిగిన డీలర్‌ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, రశీదును పొంది ఉండాలన్నారు. రశీదుపై విత్తన కంపెనీ పేరు, రకం, లాట్ నెంబర్ వంటి వివరాలు నమోదు చేయించుకోవడంతో పాటు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లుగా తమ దృష్టికి వస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామానికి చెందిన ఉప్పరపల్లి రాజవీరు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కిసాన్‌సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు తిమ్మాపురం సంపత్, ఎళ్ళబోయిన రమేష్, శ్రీకాంత్, ఆవుల మహేందర్, గౌరబోయిన రవీందర్, రజనీకాంత్, భట్టు యాదగిరి, గుజ్జ నారాయణ, కుడిమెల్లి శ్రీనివాస్, భట్టు యాదగిరి, నారోజు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మదీపుర్ గ్రామంలోని గౌడ కులస్థుల ఆరాధ్యదైవమైన రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్నిల కళ్యాణ మహోత్సవ ఉత్సవాలకు ముస్తాబు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పందిళ్లతో పాటు రంగురంగుల తోరణాలతో అలంకరించగా విద్యుద్దీపాలతో ఆలయం మెరిసిపోతోంది. జాతర సమీపించడంతో గ్రామంలో పండుగ వాతావరణం సందడి మొదలైంది. జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం గణపతి పూజలు చండీ హోమం సాయంత్రం పోచమ్మ గ్రామ దేవతలకు బోనాలు. తీయుట సోమవారము ఉదయము. పుట్టకు ధనిపోయుట.. గంగకి స్థాపిక దేవత హవాచనము నవగ్రహ తీర్థ ప్రసాదం అన్నదానం నిర్వహిస్తారు. మంగళవారము ఉదయం ఎల్లమ్మ బోనాలు, మధ్యాహ్నం రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్నిల కళ్యాణ మహోత్సవం ఎల్లమ్మకు బోనాలు తీసుకొచ్చి సమర్పిస్తారు. గావు రంగం ఉంటుంది. బుధవారం ప్రతి ఇంటిలో విందు భోజనాలతో ఉత్సవాలు నిర్వహించనున్నారు.

జూన్ 5వ తేదీలోగా యూనిఫాం సిద్ధం చేయాలి

మున్సిపల్ కమిషనర్ నరసయ్య



నవతెలంగాణ-గజ్వేల్

జిల్లా ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలకు జూన్ 5వ తేదీ లోపు యూనిఫాం అందజేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణంలో ఉన్న మంజీర దీపిక స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో నడుపుతున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా ఇచ్చిన యూనిఫామ్స్ టార్గెట్‌ను కుట్టు మిషన్ కేంద్రం నిర్వాహకులు పూర్తి చేయాలని ఆయన కోరారు. కుట్టుమిషన్ కేంద్రం నిర్వాహకులు ఆర్పి సుభద్ర ద్వారా పలు విషయాలను తెలుసుకున్నట్లు ఆయన చెప్పారు. 3,482 మంది విద్యార్థులకు యూనిఫాంలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాణ్యతగా యూనిఫాంను తయారు చేయాలని ఆయన సూచించారు. ఎలాంటి లోపాలు ఉండకూడదని యూనిఫామ్ కుట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీచింగ్ నాణ్యతగా ఉండాలని సూచించారు. జేబులు, ఉక్స్ బటన్స్ నాణ్యతగా ఉండాలన్నారు. అధికారులు సూచించిన విధంగా యూనిఫామ్ తయారు చేయాలని మంజీర దీపిక స్వశక్తి సంఘం నిర్వాహకులకు సూచించారు.

డంపు యార్డులో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణ సమీపంలో ఉన్న డంపు యార్డులో అగ్నిప్రమాదం జరిగింది. శనివారం మధ్యాహ్నం సమీప రైతులు తమ వ్యవసాయ పొలంలో కాయ కట్టను అంటి పెట్టడంతో ఆ నిప్పురవ్వలు డంపింగ్ యార్డ్‌లోకి వచ్చినట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. దీంతో కొంతవరకు డంప్‌యార్డ్‌లో చెత్త అంటుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో మంటలను నివారించారు.

పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఏసీపీ

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాల, మద్దూరు, కొము రవెల్లి, దూల్మిట్ట మండలాలలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల రూట్ మొబైల్ అధికారులకు సిబ్బందికి, పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి శనివారం చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో విధుల గూర్చి హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చేర్యాల సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరికి డ్యూటీ టికెట్ తో పాటు విధుల గూర్చి తెలియజేసినట్లు తెలిపారు.ఎన్నికల సామాగ్రి రక్షణ పూర్తి బాధ్యత రూట్ మొబైల్ అధికారులదని సూచించారు.రూట్ మొబైల్ లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద 24 గంటలు వాహనాలు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలన్నారు.సంబంధిత రూట్



మొబైల్లో ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.రూట్ మొబైల్ కు సంబంధించిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా అవాంఛనీయమైన సంఘటనలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకొని పరిష్కరించాలని, ఆ విషయాన్ని వెంటనే సంబంధిత పోలీస్ ఉన్నత అధికారులకు తెలుపాలని సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ సామాగ్రిని వదిలి వెళ్లవద్దని తెలిపారు.ప్రతి ఎన్నిక ఒక కొత్త అనుభవాన్ని నేర్పిస్తుందన్నారు.అధికారులు సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు.జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అయిదురు కానీ అంతకంటే ఎక్కువ మంది గుమికూడా వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను,చేర్యాల, మద్దూరు,హుస్నాబాద్, అక్కన్నపేట,కోహెడ ఎస్ఐ లు దామోదర్, యూనస్ అహ్మద్ అలీ, మహేష్, వివేక్, తిరుపతి, రూట్ మొబైల్ అధికారులు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి







- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని గొల్లకుంట జనగామ, రేగొండ, గ్రామాలలో విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేసినా తప్పనిసరిగా లైసెన్స్ ఉన్నటువంటి డీలర్ దగ్గరే కొనాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని అన్నారు. అట్టి రశీదును పంట కాలం అయిపోయే వరకు రైతు జాగ్రత్తగా భద్రపరచాలని, అలాగే తీసుకున్న రశీదు పైన విత్తన కంపెనీ పేరు విత్తన రకం బ్యాచ్ నెంబర్, ఖరీదు, లాట్ నెంబర్, తప్పనిసరిగా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే విత్తనాల బ్యాగ్ కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా అది ఎక్స్పైరీ డేట్ ఉందా లేదా అనేది కూడా గమనించాలని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరలో విత్తనాలు అమ్మితే తప్పనిసరిగా మీ దగ్గరలోని వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా దుక్కుల్లో ఉన్నటువంటి మరికొన్ని అస్సలు కాల్చరాదని, దీనివల్ల భూమిలో సారవంతం అనేది తగ్గిపోతుందని తెలియజేశారు. అలాగే రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని, మండల కేంద్రంలోని ఆరు క్లస్టర్లలో ఉన్నటువంటి అధికారుల సలహాలు, సూచనల మేరకే పంటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సబిహ, శ్రీలత, శేఖర్, పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రాయపోల్

రైతులు విత్తనాలు కొనేముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నాణ్యతలేని నాస్తి రకం విత్తనాలను కొనుగోలు చేసి పంట నష్టం చేసుకోవద్దని రాయపోల్ ఏఈఓ ప్రశాంత్, రామారం ఏఈఓ స్వర్ణలత, చిన్న మాసాన్ పల్లి ఏఈఓ కవిత అన్నారు. శనివారం రాయపోల్ మండలం రాయపోల్, రామారం, చిన్న మాసాన్ పల్లి గ్రామాలలో రైతులకు విత్తనాలు కొనుగోలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వానాకాలం 2024 లో విత్తనాలు కొనేముందు రైతులు లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి.విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. పంట యొక్క దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయేవరకు బిల్ (రశీదు) రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలన్నారు.. రైతులు తీసుకున్న బిల్ (రశీదు) మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ,కాలం ముగిసిన తేదీ చూసుకోవాలన్నారు. గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మేవారి వివరాలు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన నకిలీ విత్తనలు, లూస్ విత్తనాలు ఎవరైనా అమ్మినచో వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - న్యాల్ కల్

కల్ బేమల్ , రేజింతల్ , టేకుర్ , రామ్ తీర్థం , అత్నూర్ , ఉమ్మ పూర్ , గ్రామాల్లో ఖరీఫ్ పంటల సాగు పట్ల విత్తన కొనుగోళ్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు మండల ఏవో లావణ్య రైతులకు సూచనలు చేస్తూ ఫర్టిలైజర్ దుకాణాలో నకిలీ విత్తనాలు కొనకుండా జాగ్రత్త అవసరం లేబుల్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు కొన్న తర్వాత బిల్లు తీసుకోవాలి లూస్ పత్తి విత్తనాలు కొనకుండా జాగ్రత్త పడాలన్నారు అధిక ధరలకు విత్తనాలు ఎరువులు అమ్మితే వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు అవగాహన అవగాహనలో వ్యవసాయ శాఖ ఏఓ లావణ్య , వ్యవసాయ అధికారులు ఏఈఓ లు రేజింతల్ సనిత్ రెడ్డి , షరీఫ్ , సాయిలు , రైతులు ఉన్నారు ..

చిరు వ్యాపారులకు మడిగలు ఏర్పాటుకు సన్నదం

స్థానిక అధికారులతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ -గజ్వేల్



. గజ్వేల్ పట్టణంలో ఉన్న సమీకృత మార్కెట్ ముఖద్వారం వద్ద చిరు వ్యాపారులకు మడిగలు నిర్మించేందుకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సంబంధిత శాఖ అధికారులతో శుక్రవారం పర్యటించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారులతో చర్చించి చిరు వ్యాపారులకు మడిగలు నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు ఉన్నాయని వాటిని అమలు చేయడం వల్ల అందరికీ మంచి జరుగుతుందని నర్సారెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ ఇంద్ర పార్క్, కోట మైసమ్మ రోడ్డు మార్గంలో ఉండడంతో ప్రహరీ గోడ



వందలాది మంది చిరు వ్యాపారులు జీవనోపాధి కోసం డబ్బాలు ఏర్పాటు చేసుకున్నారు. చిరు వ్యాపారంతో రెండు పూటలా తిని కుటుంబాలను పోషించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిరు వ్యాపారులను తొలగించి కళాశాల స్థలంలో మార్కెట్ నిర్మించారు. దీంతో చిరు వ్యాపారులు జీవనోపాధి పూర్తిగా కోల్పోయి చెట్టుకోలు పుట్టకోలుగా మారి జీవనోపాధి పోయింది. మోడల్ మార్కెట్ నిర్మించి అందులో 340 మంది కూరగాయలు మాంసవిక్రయాలు ఏర్పాటు చేశారు. ఇది కొంతమందికే పరిమితం గాక మరో 300 మందిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మార్కెట్ పక్క గల్లీలో చాపల మార్కెట్ ఉండగా వారిని కూడా తొలగించి మార్కెట్లోకి తీసుకొచ్చారు. మోడల్ మార్కెట్ నిర్మించిన తర్వాత చిరు వ్యాపారుల కోసం చాపల మార్కెట్ గల్లీలో సుమారు 40 గదులను నిర్మించి చిరు వ్యాపారులకు ఇచ్చేందుకు గడిచిన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రయత్నం చేసినా జిల్లా ఉన్నంత అధికారి అడ్డుకోవడంతో గదుల నిర్మాణం ఫైల్‌కే పరిమితమైంది. దీంతో చిరు వ్యాపారులకు ఉపాధి లేక రోడ్డుపైనే క్రయవిక్రయాలు జరుపుతున్నారు. ఇంద్ర పార్క్ నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు కొందరు చిరు వ్యాపారులు ఉపాధి పొందుతున్నప్పటికీ ట్రాఫిక్ నిబంధనలు అడ్డు వస్తున్నాయి. దీంతో చిరు వ్యాపారులకు ప్రత్యేక మడిగలు నిర్మించినట్లయితే ఉపాధి పొందే అవకాశం ఉంది. దీనిపై గత పాలకులకు పూర్తిగా అవగాహన ఉంది. చాపల మార్కెట్ గల్లి నుండి మోడల్ మార్కెట్ ప్రధాన గేటు బస్టాండ్ పక్కకు ఉన్నది. అక్కడ వరకు సుమారు సింగిల్ గా ప్రధాన గేట్లు వదిలేస్తే 100 వరకు గదులు నిర్మించే అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు. వంద మడిగలు నిర్మించినట్లయితే అందరికి ఉపాధి దొరికే అవకాశం ఉంది. గజ్వేల్ పట్టణంలో విపరీతంగా కాంప్లెక్స్ గదులు నిర్మించి భారీ అద్దెకు ఇస్తున్న క్రమంలో చిరు వ్యాపారులు ఆ స్థాయిలో అద్దె చెల్లించకపోతున్నారు. ప్రస్తుతం మజీద్ వద్ద ముస్లిం మైనార్టీలు కాంప్లెక్స్ నిర్మాణం చేసి చిరు వ్యాపారులకు అద్దెకు ఇచ్చారు. అదే స్థాయిలో మోడల్ మార్కెట్ చుట్టూ ఒక వరుసలో గదులు నిర్మించితే అందరికీ ఉపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటారు. సంబంధిత శాఖ అధికారులతో చర్చించి గదిలో నిర్మాణ విషయంలో శుక్రవారం మార్కెట్ శాఖ అధికారులతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చర్చించారు.



నకిలీ విత్తనాల కట్టడికి జాయింట్ టాస్క్‌ఫోర్స్ బృందాలు

క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ..
దుకాణాల్లో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు
సిద్దిపేట సీపీ డాక్టర్ బి. అనురాధ

నవ తెలంగాణ -సిద్దిపేట అర్బన్



నకిలీ విత్తనాల కట్టడికి వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని, దుకాణాల్లో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీపీ. డాక్టర్ బి. అనురాధ హెచ్చరించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం చేయడంతో పాటు, నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలలో ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ వాట్సాప్ నెంబర్ 8712667100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు.

దొంగ అరెస్ట్



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

వివిధ జిల్లాలలో రాత్రి సమయాలలో ఇండ్లలో 24 దొంగతనాలు చేసిన నిందితున్ని అరెస్టు చేసి, అతని వద్ద నుండి 47 తులాల బంగారు ఆభరణాలు, 65 తులాల వెండి ఆభరణాలతో పాటు, రూ. 34,500 నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట టూ టౌన్, త్రీ టౌన్, చేర్యాల పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలు జరగగా, దొంగతనాల కేసులను ఎలాగైనా ఛేదించాలనే ఉద్దేశంతో తనతో పాటు సిద్దిపేట ఏసీపీ మధు, టూ టౌన్ సీఐ ఉపేందర్, సిబ్బందితో కలిసి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేసి, వివిధ రకాల టెక్నాలజీ ఉపయోగించి కేసుల పరిశోధన ప్రారంభించామన్నారు. శనివారం ఉదయం నర్సాపూర్ రాజీవ్ రహదారి చౌరస్తా వద్ద టూ టౌన్ సీఐ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా, అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి రాంనగర్ కు చెందిన టేకం రామారావు స్కూటీ ని ఆపామన్నారు. అతను పారిపోవడంతో, అతన్ని వెంబడించి పట్టుకుని బండి డిక్కీ ఓపెన్ చేయగా అందులో బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు. విచారణ చేయగా సిద్దిపేట తో పాటు, కరీంనగర్, అదిలాబాద్, ఆసిఫాబాద్, సుల్తానాబాద్ లలో 24 దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడని తెలిపారు. ఈ దొంగతనాల కేసులలో ఉన్న బంగారు వెండి ఆభరణాలు అమ్మడానికి సిద్దిపేట, కరీంనగర్ లో తిరుగుతున్నట్లు తెలిపారు. నేరస్తుడు గతంలో కూడా పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చాడని, అతని వద్ద నుండి బంగారం, వెండి, డబ్బులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నేరస్థున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించామన్నారు. నేరస్థున్ని చాకచక్యంగా పట్టుకున్న టూ టౌన్ సీఐ ఉపేందర్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, కానిస్టేబుళ్లు రవీందర్, ప్రశాంత్ రెడ్డి, బాబు, లింగం, శ్రీకాంత్, రమేష్ లను సీపీ అనురాధ అభినందించారు.

8 ఏండ్లుగా క్రికెట్ అభివృద్ధికి ఏమి ఖర్చు పెట్టారు?

జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్

నవ తెలంగాణ - సిద్దిపేట



ఎనిమిది ఏండ్లుగా సిద్దిపేట క్రికెట్ స్టేడియంకు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కు, మెయింటెనెన్స్ కోసం ఎంత ఖర్చు చేశారో సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలియజేయాలని జిల్లా క్రికెట్ అఫ్లికేషన్ కార్యదర్శి మల్లికార్జున్ డి వై ఎస్ ఓ ను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం డి వై ఎస్ ఓ ను కలిసి దరఖాస్తు ఇవ్వడానికి కార్యాలయానికి వెళ్తే అక్కడ ఎవరూ లేరని అన్నారు. కుర్చీకి ఇచ్చి రావడం జరిగిందనీ తెలిపారు. . 33 అంశాలకు సమాధానం చెప్పలని దరఖాస్తులో కోరినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

నవతెలంగాణ-వర్గల్

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సేవలకు అంతరాయం కలగనున్నట్లు మండల విద్యుత్ అధికారి సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జబ్బపూర్, మైలారం గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అన్నారు. అలాగే నెంటూర్ గోవిందపూర్ గ్రామాల్లో ఉదయం 9 నుండి 12 గంటల వరకు గౌరారం సబ్ స్టేషన్ పరిధిలోని అవుసులోని పల్లి, గౌరారం, సింగాయపల్లి, మైలారం, చౌదర్ పల్లి, మక్త, నగరం తాండ, రామక్క పేట, గ్రామాలకు ఉదయం 8 నుండి 11 వరకు సబ్ స్టేషన్లలో పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున విద్యుత్ సేవలకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు..

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-నంగునూరు



రైతు విక్రయ కేంద్రాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రాజగోపాల్ పేట ఎస్ఐ యు.భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం నంగునూరు మండలంలో పాలమాకుల ఉన్న సీడ్స్ షాపులను తనిఖీ చేశారు. విక్రయ కేంద్రంలో నున్న రిజిస్టర్లను పరిశీలించారు. అమ్మిన ప్రతిదానికి బిల్లు చెల్లించాలని కోరారు. కల్తీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.ఆయన తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి



నవతెలంగాణ-వర్గల్

విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీని వేగిరం చేయాలని, సకాలంలో అందజేయాలని డీఆర్డిఓ జయదేవ్ ఆర్య కుట్టు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 4000లోపు మంది విద్యార్థులున్నారని అన్నారు. వీరికి అవసరమయ్యే 8000 యూనిఫాంల తయారీకి 11 కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం కుట్టు కేంద్రం నిర్వహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిపిఎం వాసుదేవ్, ఆపిఎం సత్యనారాయణ, సుభాష్,సాయిలు,పద్మలత, రుక్మిణీ, వసంత సంఘ సభ్యులు ఉన్నారు.